## గిరిజనుల అభివృద్ధి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత

**జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా**



3 లో


# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

ఆదివారం | 18 | జూన్ | 2023 | పేజీలు : 7


# తొలకరి పలకరింపేదీ?

- నైరుతి కోసం రైతుల ఎదురుచూపు
- వర్షాల ఆలస్యంతో ముందస్తు సాగుకు గ్రహణం
- వానాకాలం సీజన్‌కు ఆదిలోనే హంసపాదు



సుల్తానాబాద్,జూన్ 17 మనం న్యూస్ : ఎరువాక పౌర్ణమి వచ్చింది..మృగశిర కార్తెలో సగం గడిచిపోయింది. ఇప్పటికీ నైరుతి రుతుపవనాల పలకరింపు లేదు.తొలకరి పలకరింపు కోసం నిరీక్షణ తప్పడం లేదు. ఫలితంగా ఆదిలోనే హంస పాదు అన్నచందంగా వానాకాలం సాగుకు గ్రహణం పడుతోంది. కాలం దాటుతున్నా నైరుతి రుతుపవనాల జాడ లేకపోవడం ఆశించిన మేర వర్షాలు పడే అవకాశం లేదని రైతుల ఆందోళన చెందుతున్నారు. జూన్ నెల సగం అయిపోయినా ఎండలు మండుతుండటం వేడి గాలులు వీస్తుండటం అన్నదాతలను మరింత ఆవేదనకు గురి చేస్తున్నాయి. 2015 నాటి కరువు పరిస్థితులు పునరావృతమవుతాయని చాలామంది అభిప్రాయపడుతు న్నాయి.

**పొడిదుక్కుల్లోనే విత్తనాలు**

రోహిణి కార్తెలో విత్తనం నాటితే ఈ సమయంలో మొక్క మొలుస్తుందని,ఆ మొక్కలో రోగనిరోధక మిగతా 2లో..

## ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు




4 లో

## రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించాలని కాంగ్రెస్ రాస్తారోకో



6 లో

# గిరిజనుల సమగ్ర వికాసానికి ప్రభుత్వం కృషి

- గిరిజనుల తండాలు,గూడెంలను నూతన గ్రామపంచాయతీలు మార్పు

- త్వరితగతిన గ్రామపంచాయతీ భవన నిర్మాణం పూర్తి చేస్తాం

- గిరిజనుల సంస్కృతిని గౌరవిస్తూ అధికారికంగా వేడుకల నిర్వహణ: జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ





ఓదెల,జూన్ 17 మనం న్యూస్ : ఓదెల మండలం లంబాడితండా గ్రామంలో నిర్వహించిన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా,ఓదెల మండలం,లంబాడి తండా,గిరిజనుల సమగ్ర వికాసానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఓదెల మండలం లంబాడి తండాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన తెలంగాణ గిరిజన దినోత్సవ,గ్రామసభలో జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ,పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు.గిరిజన దినోత్సవంలో భాగంగా గిరిజనుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు,పథకాలను వివరిస్తూ, నూతనంగా ఏర్పాటు చేసిన లంబాడి తండా గ్రామపంచాయతీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రగతి నివేదిక చదివివినిపించారు.ఈ సందర్భంగా ,జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లాలో గిరిజన జనాభా చాలా తక్కువగా ఉందని,సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు 500 జనాభా ఉన్న గిరిజన ఆవాసాలను,నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని,రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల వేడుకలలో భాగంగా నేడు ఆ గ్రామపంచాయతీ లలో గిరిజనోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం కొరకు నిధులను మంజూరు చేసిందని,లంబాడి తండాలో శనివారం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకుంటుందని,గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య,పౌష్టికాహారం అందించేందుకు రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందని,మన జిల్లాలో గిరిజన రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా దాదాపు 50 నుంచి 60 మంది విద్యార్థులు లబ్ది పొందుతున్నారని,మరింత మంది గిరిజన విద్యార్థులు లబివ్ధ పొందేలా అవసరమైన ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. గిరిజనుల సంస్కృతి,సాంప్రదాయాలను సంరక్షిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ,సమ్మక్క సారలమ్మ జాతరను,సేవాలల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. హైదరాబాద్‌లో గిరిజనుల కోసం సేవాలాల్ భవన్,ఆదివాసి భవన్,ఆత్మగౌరవ భవనాలను ప్రభుత్వం పూర్తి చేసిందని కలెక్టర్ తెలిపారు. గిరిజనుల కోసం ట్రై కార్ రుణాల కింద ఇటీవల 35 లక్షల సబ్సిడీతో యూనిట్లను మంజూరు చేశామని తెలిపారు. లంబాడీ తండా గ్రామంలో ఎస్సారెస్పీ భూములు,ప్రభుత్వ భూములలో సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని కోరుతున్నారని,పాత అసైన్మెంట్ చేసి ఉన్నట్లయితే వెంటనే పట్టాలు అందించే చర్యలు తీసుకుంటామని,నూతనంగా అసైన్మెంట్ చేసేందుకు ప్రభుత్వ ఆదేశాలు అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు.ఓదెల మండల కేంద్రం నుంచి లంబాడి తండ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే దిశగా ఆర్టీసీ వారితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలను పారదర్శకంగా లబ్ధిదారులకు అందే విధంగా అవసరమైన చర్యలు పట్టిష్టంగా జిల్లా యంత్రాంగం తీసుకుంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న,పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కనీస మౌళిక సదుపాయాలు ఉండేవి కాదని,పది సంవత్సరాల క్రితం రోడ్డు లేక లంబాడి తండా గ్రామస్థులు అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. గిరిజనుల సమగ్ర వికాసానికి సీఎం కేసీఆర్ అనునిత్యం కృషి చేస్తున్నారని,మా తండాలో మా రాజ్యం అనే గిరిజనుల 60 సంవత్సరాల ఆకాంక్షను నెరవేరుస్తూ 500 జనాభా ఉన్న గిరిజన ఆవాసాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని అన్నారు. లంబాడి తండా గ్రామంలో 4 కోట్ల 30 లక్షల వ్యయంతో రోడ్డు,నిర్మాణ పనులు పూర్తి చేశామని,గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లకోసం 20 లక్షలు ఖర్చు చేశామని,మరో 10 లక్షల సీసీ రోడ్ల కోసం కోసం ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసుకున్న లంబాడి తండా గ్రామపంచాయతీలో 12 లక్షల 41 వేలతో స్మశాన వాటిక,2 లక్షల 30 వేలతో డంపింగ్ యార్డ్,2 లక్షల 39 వేలతో పల్లె ప్రకృతి వనం,నూతన ట్రాక్టర్,ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గ్రామంలో ఉన్న మహిళా సంఘాల కోసం మహిళా భవన నిర్మాణానికి ప్రభుత్వం 15 లక్షలు మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వం 20 లక్షల నిధులు మంజూరు చేసిందని త్వరితగతిని నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో ఉన్న త్రాగునీటి,సాగునీటి సమస్యలను పూర్తిగా పరిష్కరించిందని,ప్రస్తుతం గ్రామంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా అవుతుందని,పొలాలలో 2 పంటలు సాగవుతున్నాయని అన్నారు. గిరిజన విద్యార్థులు గొప్పగా ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వం గిరిజన పాఠశాలలు ఏర్పాటు చేసిందని,రెసిడెన్షియల్ విద్యాలయాలు,బెస్ట్ అవైలబిల్ స్కీమ్ వంటి పథకాల ద్వారా నాణ్యమైన విద్యను గిరిజనులకు అందిస్తుందని,విదేశాలలో చదివే వారి కోసం ప్రత్యేకంగా 20 లక్షల స్కాలర్షిప్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ మాత్రమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సిరిసిల్లలోని గర్జనపల్లి గ్రామంలో దాదాపు అధిక శాతం ప్రభుత్వ ఉద్యోగాల్లో,ఉన్నత పదవులలో ఉన్నారని,ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఎదిగారని,ఆ స్థాయిలో మీరంతా ఎదగాలని ఎమ్మెల్యే సూచించారు. మహిళలకు రుణాలు వడ్డీ లేకుండా అందిస్తున్నామని,గ్రామంలో ఉన్న భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి రైతు భీమా,రైతుబంధు పథకాలను వర్తింపజేస్తామని అన్నారు. ప్రభుత్వం రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు,గిరిజనులకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుందని తెలిపారు. గిరిజనులు తీగలపై నుంచి కరెంటును అనధికారికంగా తీసుకోవద్దని,దీనివల్ల ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాన్ని వినియోగించుకుంటూ 100 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందాలని అధికారికంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అంతకుముందు గ్రామంలో నుండి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. సభా ప్రాంగణంలో లంబాడీ తండాలో చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన ఛాయ చిత్రప్రదర్శన ఏర్పాటు చేయగా,పలువురు గ్రామస్థులు,గిరిజనులు తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్,జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,ఓదెల ఎంపీడీవో,మండల పంచాయతీ అధికారి,గ్రామసర్పంచ్ గుగులోత్ లక్ష్మి,ఎంపిపి కునారపు రేణుకా దేవి,ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ప్రజాప్రతి నిధులు,తదితరులు పాల్గొన్నారు.

---

పెండింగ్ స్కాలర్ షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్

## వెంటనే విడుదల చేయాలి

**బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో- ఆర్డినేటర్ రవి గౌడ్**



సిరిసిల్ల, జూన్17 (మనం న్యూస్): పెండింగ్ స్కాలర్ షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో- ఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో- ఆర్డినేటర్ ఆధ్వర్యంలో శనివారం బిసి విద్యార్థి సంఘంలో చేరిన పలువురు విద్యార్థులకు కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా చేరిన విద్యార్థులు విద్యా వ్యతిరేకనులపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడు రుద్రవీణ సుజిత్, చింటూ, గూట్ల రాహుల్, పరకాల సిద్ధార్థ, చింత వినయ్, కోడి రోహిత్, తడక రమణ, ప్రశాంత్, నరేష్, ఎండి. సాహెబ్, ఎండి.హసన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

---

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి మంథని ఎమ్మెల్యే లేఖ

**- ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి**

**- పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులకు బదిలీలు,పదోన్నతులు కల్పించాలి**

**- సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి ఏఐసీసీ కార్యదర్శి ,మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శనివారం మెయిల్ ద్వారా లేఖను పంపినట్లు శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కానుకగా నూతనగా పిఆర్సి కమిటీ నియమించి,జూలై నుండి 30 శాతం ఐఆర్,4 డిఏలు ప్రకటించాలని కోరారు. 317 జీవో ద్వారా ఇబ్బంది పడుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు నాయ్యము చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని ఆలోచించి సిపిఎస్ ఉద్యోగులు వ్యతిరేకిస్తున్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలన్నారు. చాలా సంవత్సరాలు పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులకు బదిలీలు,పదోన్నతులు వెంటనే కల్పించాలని కోరారు. ఉద్యోగుల పెన్షనర్లకు ఇహెచ్ఎస్ విధానం ద్వారా అన్ని ప్రయివేట్,ప్రభుత్వ ఆస్పత్రిలో నగదు రహిత వైద్యాము అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీఆర్సీ 2020 కమిటీ సిఫారసుల ప్రకారం జారీ కానీ ఉత్తర్వులను వెంటనే విడుదల చేసి పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల ఆర్థిక బిల్లులను విడుదల చేయాలనీ కోరారు. ఉద్యోగులందరిని గుర్తించి ప్రతి నెల 1వ తేదీన వేతనాలు అందేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని మంథని శాసనసభ్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ముఖ్యమంత్రికి ఉద్యోగుల సమస్యలపై మెయిల్ ద్వారా కోరారు.

---

## తొలకరి పలకరింపేదీ..?

మొదటి పేజీ తరువాయి..

శక్తి ఎక్కువగా ఉండి చీడ పీడలను తట్టుకోవడంతో పాటు పంట దిగుబడులు కూడా గణనీయంగా వస్తాయని రైతులు నమ్ము తారు. ఈ నేపథ్యంలో రోహిణి కార్తె ప్రారంభం కాగానే సుల్తానా బాద్ సర్కిల్ పరిధిలో గల ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్,ఎలిగేడు,జూలపల్లి మండలాలలో చాలా ప్రాంతాల్లో రైతుల పొడి దుక్కుల్లోనే పత్తి విత్తనతాలు వేశారు. ఎప్పటిలాగే వర్షాలు పడితే మొలకలు వస్తాయన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. కానీ రుతుపవనాల రాక ఆలస్యమై వానాలు రాక..ఆవిత్తనాలు మట్టిలోనే పొట్లిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నా రు. బోర్లు,బావుల నీటి ఆధారం ఉన్న రైతులు విత్తనం నాటిన రెండు మూడు రోజుల వ్యవధిలోనే తడులు మళ్లించే ప్రయత్నం చేస్తున్నా ప్రస్తుతం ఎండ తీవ్రతకు ఆ ప్రయత్నాలు అంతగా ఫలించడం లేదు. అక్కడక్కడ రైతులు భయంతోనే వరినారు కూడా పోస్తున్నారు. మొన్నటివరకు అకాల వర్షాలు,వడగళ్ల వానాలతో చేతికందిన దశలో పంటలు నష్టపోయిన రైతులు,ఈ వానాకాలం సీజన్ ప్రారంభంలోనే గడ్డుపరిస్థితులు ఎదుర్కొంటు న్నారు. పంటలు చేతోకొచ్చే దశలో ఎలాంటి నష్టం జరగకుండా ఉండాలంటే వానాకాలం పంట సాగును నెల రోజుల ముందుకు తీసుకొచ్చి జూన్ మూడో వారం కల్లా వరినాట్లు వేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో కూడా పంట కాలాన్ని ముందుకు తేవాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. అయితే రుతుపవనాలు కాపాడకపోవ డంతో వానాకాలం పంటల సాగు మరింత వెనక్కు వెళ్లే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా పితృ దినోత్సవ వేడుకలు



కరీంనగర్,జూన్17( మనంన్యూస్)స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో పితృ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ డా ఇ.ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. వేడుకలలో భాగంగా 1 వ తరగతి నుండి 3వ రగతి వరకు గల విద్యార్థుల తండ్రులకు వివిధ క్రీడాపోటీలు నిర్వహించారు. క్రీడలలో భాగంగా విద్యార్థుల తండ్రులకు రిలే రేస్ , బాస్కెట్ బాల్, బాటిల్ ఫ్లిప్, పింగ్ పాంగ్ బాల్ లను నిర్వహించారు. విద్యార్థుల తండ్రులు క్రీడలలో పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన తండ్రులకు పాఠశాల చైర్మన్ డా ఇ.ప్రసాదరావు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఉద్యోగ, వ్యాపార కార్యక్రమాలలో తీరికలేకుండా ఉండే విద్యార్థుల తండ్రులు క్రీడలలో పాల్గొనడం చాలా సంతోషమని తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ సమన్వయకర్తలు హరిప్రియ, రబీంద్రపాత్రో,రాము,వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గో రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

### విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్



జగిత్యాల ప్రతినిధి, జూన్ 17 (మనం న్యూస్): భారతీయ గోవంశ రక్షణ సంవర్ధన పరిషత్ గో రక్ష విభాగంవిశ్వహిందూ పరిషత్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మకర్ మాట్లాడుతూ గోవును కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఇదివరకు ప్రభుత్వం ఎ.పి. గో హత్య నిరోధక చట్టం 1977 అమలులోకి తెచ్చిందన్నారు. రాజ్యాంగంలోని 48, 51 నిబంధనలు కూడా గోరక్ష కొరకు ఏర్పాటు చేసినవని తెలిపారు.భాగ్యనగరంలో ప్రతినిత్యం వేలాది గోవులు గొసంతతిని అక్రమంగా కళేబాలకు తరలించి నిర్దాక్షిణ్యంగా వధిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో గో సంతతి అంతరించిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గో రక్షణ చట్టాన్నికఠినంగా అమలు చేసి గోవధ చేసే వారిని కఠినంగా శిక్షించాలి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార ప్రముక్ సుభాష్, విహెచ్‌పి పట్టణ అధ్యక్షులు మామిడాల రాములు, పట్టణ కార్యదర్శి జిట్టవేని అరుణ్ కుమార్, బజరంగ్ దళ్ రాయికల్ ప్రకండ ప్రాముక్ వినయ్ , తవుటు రామచంద్రం, ఎసిఎస్ రాజు, అక్కినపల్లి కాశీనాథ్, సింగం గంగాధర్, ప్రశాంత్, నరేందర్, బడే శంకర్ పాల్గొన్నారు

### టి-9 టికెట్లను ప్రారంభించిన డిపో మేనేజర్ అర్పిత

హుజురాబాద్ రూరల్, జూన్ 17 (మనం న్యూస్)ః పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజనుల కోసం టిఎస్ఆర్టిసి కొత్తగా ప్రవేశపెట్టిన టి 9 టికెట్లను హుజురాబాద్ టిఎస్ ఆర్టిసి డిపో మేనేజర్ అర్పిత శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిఎస్ఆర్టిసి ఎండి సజ్జనార్ శుక్రవారం టీ -9 ప్రారంభించిన దృష్ట్యా ఆదివారం నుండి ప్రయాణికులకు ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే 60 కిలోమీటర్ల పరిధిలో ఒక్కసారి ఎగువ, ఒకసారి దిగువ ప్రయాణానికి మాత్రమే అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. వంద రూపాయలున్న ఈ టికెట్ కొనుగోలు చేసిన వారికి 20 నుండి 40 రూపాయలు ఆదా అవుతుందన్నారు. 60 సంవత్సరాల పైబడిన వారు వయసు నిర్ధారణ కోసం ఆధార్ కార్డును కండక్టర్ లకు చూపించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు అధిక సంఖ్యలో వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# గిరిజనుల అభివృద్ధి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత

## జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా



జగిత్యాల జూన్ 17(మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల కోసం ప్రవేశ పెడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం రోజున రాయికల్ మండలం అలియానాయక్ తండా గిరిజన గ్రామంలో ఎమ్మెల్యే తో కలిసి తెలంగాణ గిరిజనోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే, కలెక్టర్ లు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తొమ్మిదేళ్ళ తెలంగాణ ప్రభుత్వం సాధించిన ప్రగతిని ఈ కార్యక్రమంలో వివరించాల్సిన అవసరం ఉందని, గిరిజనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, వాటిని అవగాహన చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తండాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రతీ 500 జనాభా గల తండాలను గ్రామ పంచాయతీల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గిరిజన గ్రామాలలో రోడ్డు, మురికి కాల్వాలు, వీధి లైట్లు, వైకుంఠ దామాలు, క్రీడా ప్రాంగణాలు వంటివి , మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. సేవాలాల్ జయంతి, సమ్మక్క సారలమ్మ, గిరిజన సంస్కృతిని వివరించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నాయన్నారు. గిరిజన ఆడపిల్లలకు ఉచిత విద్యను ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో అందిస్తున్నారని, భోజనం, పుస్తకాలు, బట్టలు, ఉపకార వేతనాలు, తదితర వస్తువులు సమకూర్చడం జరుగుతున్నదని తెలిపారు. మహిళలకు స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసి రుణాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఆశ, ఏ ఎన్ ఎం లు ఇంటింటికి వచ్చి ఆరోగ్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ, ప్రభుత్వ సంకల్పానికి తోడ్పాటు అందించి సహకరించాలని ఆకాంక్షించారు. జగిత్యాల నియోజక వర్గం శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ మారుమూల గిరిజన తండాల నుండి 3146 గిరిజన గ్రామ పంచాయతీ స్థాయికి తీసుకు రావడం తో పాటు 6 నుండి 10 శాతానికి రిజర్వేషన్లు కల్పించిన విప్లవాత్మక ఘనత తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అన్నారు. వర్షాకాలంలో గిరిజన గ్రామాలకు రహదారులు దెబ్బతింటే వెంటనే మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద పాఠశాలల్లో పనులు చేపట్టడం, పూర్తి చేయడం జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని గిరిజన పెద్దలను సన్మానించారు. అంతకు ముందు గిరిజన సంప్రదాయ నృత్యాలలో ఎమ్మెల్యే పాల్గొని నృత్యం చేశారు. సంప్రదాయ నృత్యాలతో, బతుకమ్మలతో కలెక్టర్ కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద, సర్పంచ్ నందునాయక్, జెడ్పీటీసీ అశ్విని జాదవ్, ఎంపిపి సంధ్యా రాణి, ఎంపిడిఓ సంతోష్ కుమార్, మునిసిపల్ చైర్మన్ మొర హమ్మండ్లు, ఎంప్టిసి స్వప్న, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# ముఖం చాటేసిన వరుణుడు, ప్రతాపం చూపిస్తోన్న సూర్యుడు

తిమ్మాపూర్, జూన్ 17 (మనం న్యూస్)ః ప్రకృతి పర్యావరణలో చోటు చేసుకుంటున్నా విచిత్ర, విభిన్నమైన వాతావరణ పరిస్థితులతో సకల ప్రాణకోటి అయినా మనుషులు, మూగ జీవాలకు పెను సవాళ్లను మారాయి. వానాకాలం ప్రారంభమై, మృగశిర కార్తి పూర్తి కావస్తున్న, జూన్ 3వ వారం సమీపిస్తున్న తరుణంలో ఇప్పటివరకు నైరుతి రుతు పవనాలు దేశంలోనికి ప్రవేశించిన అర్థాంతరంగా మధ్యలో ఆగిపోవడం, ఈపాటికి తెలంగాణలో జోరు వానలు కురవాల్సిన సమయంలో కనీసం తొలకరి వాన చినుకులు కూడా కురువకపోవడం, దీనికి తోడు ఎండలు దంచికొట్టడంతో ఎండ వేడి , అధిక ఉష్ణోగ్ర తలు, వడగాడుపులతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రైతులు ఇప్పటికే వ్యవసాయ సాగులో దుక్కులు దున్ని విత్తనాలు నాటే సమయం ఆసన్న మైన కనీసం ఒక వాన కూడా పడకపోవడంతో భూములు బీటలు వారి, తొలకరి చినుకుల కోసం నోరెళ్ల బెట్టి ఆశగా ఎదురు చూస్తూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత కాలంలో నైరుతి రుతుపవ నాలు ఎప్పుడు ప్రవేశిస్తాయి, వానలు ఎప్పుడు కురు స్తాయీ అనే విషయంలో కనీసం వాతావరణ శాస్త్ర వేత్తలకు కూడా అర్థం కాని విచిత్ర పరిస్థితి. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు వ్యవసాయ రంగంలో, రైతులు, అన్నదాతలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కనీ సం మరో రెండు మూడు రోజుల్లో అయినా నైరుతి రుతుపవనాలు కమ్ముకొని, జోరు వానలు కురవాలని కోరుకుంటున్నారు.





# నష్టపోయిన గౌడ కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి

## గౌడ సంఘం మండల అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్

చిగురుమామిడి, జూన్17( మనం న్యూస్): మంటలు అంటుకొని ఈత, తాడిచెట్లు కాలిపోయి నష్టపోయిన గౌడ కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం మండల అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ అన్నారు. శుక్రవారం రోజున తాసిల్దార్ జయంత్, ఎక్సైజ్ ఎస్ఐ శ్రీలత లకు వినతి పత్రం అందించారు.అనంతరం తాళ్లపల్లి తిరుపతి గౌడ్ మాట్లాడుతూ మంటలు అంటుకొని సుమారు 200వందల ఈత, తాడిచెట్లు కాలిపోయాయని తెలిపారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులకు మరియు మండల తాసిల్దార్‌లకు వినతి పత్రం అందించామని తెలిపారు. వెంటనే వారు స్పందించి సంఘటన స్థలాన్ని పరిశీలించారని అన్నారు.కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల జీవనోపాధి దెబ్బతిన్న నేపథ్యంలో వారికి ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెల్లించేలా తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజు , చిగురుమామిడి గ్రామ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్ , మండల గౌడ సంఘం ఉపాధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్ , బండారుపల్లి చంద్రం, బూరుగు రాజయ్య గౌడ్ , తాళ్ల పెళ్లి రాములు , దేశిని రాజయ్య, బండరపల్లి రాజు, బూరుగు శ్రీకాంత్, తాళ్లపల్లి అరవింద్ , కాటమ అనిల్,



పాకాల రమేష్ ,పరకాల కొండయ్య, తోడేటి శ్రీనివాస్ బండరపల్లి శ్రీనివాస్, బండారుపల్లి రాజు, బండారుపల్లి సంపత్, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోరక్ష చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి



కరీంనగర్, జూన్ 17 (మనం న్యూస్)ః సకలదేవతా స్వరూపమైన గోవులను వధించకుండా గోరక్ష చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ గోవంశ రక్షణ సంవర్ధన్ పరిషత్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విహెచ్‌పి నాయకులు, పలువురు స్వామీజీలు మాట్లాడుతూ వేదకాలం నుండి గోవును ఆరాధ్య దేవతగా భావిస్తోన్న దేశంలో గోవులను వధించడం పాపకార్యమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పుష్టి, పర్యావరణ పరిరక్షణకు, వ్యవసాయానికి, మానవాళి ఆరోగ్యరక్షణకు ఆధారమైన గోసంతతిని ప్రస్తుతం విచ్చలవిడిగా వధించి మాంసాహారంగా ఉపయోగించుకొంటుండడం పట్ల ప్రభుత్వం స్పందించి తక్షణమే గోరక్ష చట్టాన్ని కఠిన తరంగా అమలుచేయాల్సిన అవసరముందన్నారు. గోవును కాపాడుకోవాలనే ఉద్దేశ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 1977 సంవత్సరంలో యాక్ట్ 1977 ను అమలులోకి తెచ్చిందని, రాజ్యాంగంలోని 48,51 నిబంధనలు కూడా గోరక్ష కొరకు ఏర్పాటు చేసినవే అయినా ఈ చట్టాలను అమలు చేయాల్సిన వివిధ ప్రభుత్వ శాఖలు నిర్లక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కారణంగానే రాష్ట్రంలో, ముఖ్యంగా భాగ్యనగంలో ప్రతినిత్యం వేలాది గోవులు, గోసంతతిని అక్రమంగా కబేళాలకు తరలించి నిర్దాక్షిణ్యంగా వధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే సమీప భవిష్యత్తులోనే గోసంతతి అంతరించి పోయే ప్రమాదం పొంచి ఉన్న విషయం గ్రహించాలని ప్రభుత్వానికి సూచించారు. ఆరోగ్యకరమైన పశువులను వధించ కూడదని చట్టంలో పేర్కొన్నప్పటికీ, ఆవులతో పాటు ఆరోగ్యకరంగా ఉన్న ఎద్దులు, దున్నలు, గేదెలు, లేగ దూడలను, ప్రభుత్వ అనుమతులు లేకుండా కబేళాలకు తరలించి వధిస్తున్నారని పేర్కొన్నారు. జన సమూహాల మధ్య పశు కళేబరాల నుండి నూనె, టీ పొడి లాంటివి తయారు చేసే కర్మా గారాలను ఏర్పాటు చేసి ప్రజారోగ్యంతో చెలగాట మాడుతున్నారని పేర్కొన్నారు. గ్రామాలలో దేవాలయాలకు వదిలే సిన గో సంతతిని వేలంపాట ద్వారా అన్యమతస్తులకు అమ్ముతూ, ప్రజలు మనోభావాలను దెబ్బతీస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి, చట్టాన్ని అమలుచేసి గోవధకు కారణమౌతున్న వారిని కఠినంగా శిక్షించి గోసంతతిని కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి నాయకులు ఇనుగంటి మధుసూదన్ రావు, ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి, ఆది మూలం విద్యాసాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు



కరీంనగర్ , జూన్ 17 (మనం న్యూస్)ః నగరంలోని జాన్సన్ గ్లోబల్ హై స్కూల్ , కోరా హైస్కూల్ లలో ముందస్తు ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాన్సన్ గ్లోబల్ హైస్కూల్లో డైరెక్టర్ సింహాచలం హరి కృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లల బంగారు భవిష్యత్తు కు ఎలాంటి ఆటంకాలు రావద్దని వారి పిల్లలను ఆశీర్వదించడం అభినందనీయం అన్నారు. వారు వారి పిల్లల పైన పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేందుకు స్కూల్ యజమాన్యం ఎప్పుడూ ముందు వరసలో ఉంటుందని తెలిపారు. ప్రతి పిల్లవాడి పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదువులోనూ ఆటపాటల్లోనూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునే విధంగా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అధ్యాపక బృందం తమ పిల్లలుగా భావించి ఎదుగుదల లక్ష్యంగా క్రమశిక్షణతో ఉన్నత స్థాయిలో నిలబెట్టే విధంగా పూర్తి చేస్తున్నారన్నారు. ఎస్ వి జె సి విద్యాసంస్థలు, కాన్సన్ గ్లోబల్ , కోరా హై స్కూల్, విద్యా సంస్థలు ఉన్నతమైన విద్యను అందించుటలో ముందుకు సాగుతుందన్నారు.అనంతరం చిన్నారులు వారి తల్లిదండ్రులకు ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాదర్స్ తో చిన్నారులు ఆడుతూ పాడుతూ చేసిన సంబరాలు అంబరాన్నంటాయి.

## దోచుకో.. దాచుకో.. నినాదంతో బిఆర్‌ఎస్ పాలన

**రాష్ట్రాన్ని తండ్రీ, కొడుకులు...**

**ఇక్కడ వారి అనుచరులు నిండా దోచుకుంటున్నారు**

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు కెకె.మహేందర్ రెడ్డి**



సిరిసిల్ల టౌన్, జూన్ 17 (మనం న్యూస్)ః దోచుకో.. దాచుకో.. అన్న నినా దంతో బిఆర్‌ఎస్ ప్రభుత్వ పాలన కొనసాగుతోందని, రాష్ట్రాన్ని కెసిఆర్, కెటిఆర్‌లు దోచుకుంటుంటే.. సిరిసిల్లను వారి అనుచరులు నిండా దోచుకుతింటున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కెకె.మహేందర్ రెడ్డి ఆరోపించారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మంత్రి కెటిఆర్ అండదండలతో ఆయన అనుచరులు సహజ సంపదను దోచుకుంటున్నారన్నారు. శనివారం గోపాల్ రావు పల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన ఆయన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బిఆర్‌ఎస్ పార్టీని తరిమేయాలని పిలుపునిచ్చారు. బిఆర్‌ఎస్ పాలనలో బడుల సంఖ్య కంటే బార్లు, ప్రతి ఊరిలో బెల్టుషాపుల సంఖ్యే ఎక్కువగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సబ్సిడీలు మాయమయ్యాయని, ప్రజోపయోగమైన పథకాలను బంద్ చేసిన పార్టీని ప్రజలు బ్యాన్ చేయాల్సిన అవసరముందన్నారు. అధికార పార్టీ నాయకులు ఇక్కడి సహజ సంపదలను దోచుకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం, వారి అనుచరులు మాత్రమే బాగుపడుతున్నారే తప్ప, ప్రజలకు ఒరిగిందేమీ లేదని మహేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ వస్తే నీళ్ళు, నిధులు నియామకాలు వస్తాయని అనుకున్న ప్రజలను సిఎం కెసిఆర్ మోసం చేశారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాలను పక్కన బెట్టి తెలంగాణ ప్రజల మనోభావాలకు విలువిచ్చి రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో ప్రజలు అండగా నిలువాలని ఆయన పిలుపునిచ్చారు. ఒకే ఒక్క సంతకంతో లక్ష రూపాయల రుణమాఫీ, ఆరు లక్షల ఆరోగ్య శ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. విత్తనాలు, వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, నాయకులు కూతురు వెంకట్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, నాగరాజు, మల్లారెడ్డి, సునీల్ రెడ్డి, కూతురి రాజు నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోన్న ప్రభుత్వాలు

**ప్రజామిత్ర వ్యవస్థాపక అధ్యక్షులు వేణుగోపాల్**



కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 17 (మనం న్యూస్)ః కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయని ప్రజామిత్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ ఆరోపించారు. శనివారం నగరంలోని ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిరోధక చట్టం పేరిట ప్రొఫెసర్ హరగోపాల్, విమలక్క, సంధ్య, ప్రొఫెసర్ కాసీం, 152 మంది పై అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్య ప్రక్రియకు విఘాతం అని విమర్శించారు. సిఎం కేసీఆర్, కేటీఆర్ హరీష్ రావు, కవిత లు మావోయిస్టు పార్టీ ఎజెండానే తమ పార్టీ జెండా అని పలు సమావేశాల్లో చెప్పారని గుర్తు చేశారు. తెలంగాణ సమాజాన్ని 'భయపెట్టాలనే ఇలాంటి కారణం లేని కేసులు పెడుతూ ప్రజలు, మేధావులను భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బంగారు తెలంగాణ అంటే ఇదే అని ప్రశ్నించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా ఉద్యమకారులను అణిచివేసేందుకు ఇలాంటి కేసులు పెడుతోందన్నారు. తెలంగాణలోని అన్ని రంగాల్లోని మేధావులు, ప్రజాస్వామ్య వాదులు ఆలోచన చేయలన్నారు. తాడువాయి అడువుల్లో మావోయిస్టుల సమావేశమయ్యారని తెలిసి పోలీసులు గాలింపులు చర్యలు చేపట్టగా మావోయిస్టులు అడువుల్లోకి పారిపోగా అక్కడ దొరకిన డైరీల్లో పేర్లు ఉన్నాయనే. దీంతో వారికి మావోయిస్టుల సంబంధం ఉందనే సాకుతో కేసులు నమోదు చేయడం సమంజసం కాదన్నారు. డైరీల్లో ఎవరి పేర్లున్న కేసులు నమోదు చేసిన పోలీసుల తీరు ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమే అన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ యాభై ఏళ్లుగా సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా ఎన్నో వేల మంది విద్యార్థులకు పాఠాలు చెప్పి వారి ఉజ్వల భవిష్యత్ కు బంగారుల బాటలు వేసారన్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోని ఉపా కింద నమోదు చేసిన కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో విజయకుమార్, నగిరి శ్రీధర్ చంద్రశేఖర్, సంపత్ పాల్గొన్నారు.

## కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర సమగ్రాభివృద్ధి: జడ్పీ చైర్ పర్సన్ అరుణ

సిరిసిల్ల టౌన్, జూన్ 17 (మనం న్యూస్)ః సిఎం కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధిస్తోందని రాజన్న సిరిసిల్ల జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కెసిఆర్ ఆలోచనల మేరకు తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో పుట్టబోయే బిడ్డ నుంచి వృద్ధుల వరకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ఒకప్పుడు ఉరిశాలగా ఉన్న సిరిసిల్ల కెసిఆర్, కెటిఆర్‌ల నాయకత్వంలో సిరిశాలగా మారిందన్నారు. కెటిఆర్ నేతృత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రపథాన నిలిచిందని ఆమె కొనియాడారు. అన్ని రంగాల్లో అభివృద్ధి కొనసాగుతున్నప్పటికీ ప్రతిపక్షాలు వాటి ఉనికి కోసం అబద్ధపు ప్రచారాలను సాగిస్తున్నాయని అరుణ విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు మ్యాన రవి, చందుర్తి మండల పార్టీ అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సనుగుల సర్పంచ్ కరుణాకర్, నాయకులు ఈర్లపల్లి రాజు, బూర యాదగిరి పాల్గొన్నారు.

## పంపు ఆపరేటర్ విధులు నిర్వహించిన సర్పంచ్ అంజయ్య

**ఆపరేటర్ అనారోగ్యం బారిన పడడంతో**

**స్వయంగా నీటి సరఫరా చేసిన సర్పంచ్**



తిమ్మాపూర్, జూన్ 17 (మనం న్యూస్)ః గ్రామానికి తాగునీటి నందించే పంపు ఆపరేటర్ అనారోగ్యం బారిన పడి గత నాలుగు రోజులుగా ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తడంతో స్వయంగా గ్రామ సర్పంచ్ రంగంలోకి దిగి పంపు ఆపరేటర్ అవతారమెత్తి, గ్రామానికి నీటి సరఫరా చేశారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన పంపు ఆపరేటర్ ఇటీవల ఆనారోగ్యం బారి పడి హాస్పిటల్ లో చేరగా, గత నాలుగు రోజులుగా గ్రామంలో నల్లా నీళ్ల రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన సర్పంచ్ మేడి అంజయ్య స్వయంగా రంగంలోకి దిగి గ్రామానికి తాగునీటిని సరఫరా చేశారు. తమ సమస్యపై స్పందించిన సర్పంచ్ తీరును గ్రామస్తులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో కనుకులగిద్దె సర్పంచ్ కొమురారెడ్డి మృతి



శంకరపట్నం, జూన్ 17 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గొల్లపల్లి గ్రామ శివారులో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కనుకుల గిద్ద సర్పంచ్ గోపు కొమురారెడ్డి మృతి చెందారు. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ నుండి కనుగుల గిద్దె గ్రామానికి శనివారం ఉదయం 5:30 గంటల ప్రాంతంలో వెళ్తున్న క్రమంలో గొల్లపల్లి జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ఘటనలో కొమురారెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టినట్లు కేశవపట్నం ఎస్సై దేశ్ చంద్రశేఖర్ తెలిపారు. కొమరారెడ్డి మృతి పట్ల కుటుంబ సభ్యులు, కనుకుల గిద్దె గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరవుతున్నారు.

# మంథని ప్రజలకు ఉపాధి హామీ పథకాన్ని దూరం చేసింది మీరు కాదా..?

**- మంథనిలో ఎంత మందికి దళిత బంధు ఇప్పించారో చర్చకు సిద్ధమా**

**- విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇప్పించిన ఘనత శ్రీదర్‌బాబుదే**

**- మంథని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు**

మంథని,జూన్ 17 మనం న్యూస్ ః మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ శుక్రవారం పల్లె ప్రగతి కార్యక్రమంలో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడిన మాటలను ఖండించారు. మంథని పట్టణ ప్రజలకు ఉపాధి హామీ పథకాన్ని దూరం చేసింది మీరు కాదా అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. ఇప్పటి వరకు మున్సిపల్ సిబ్బందికి జీతాలు చెల్లించాలేని మీరు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడటం సిగ్గుచేటన్నారు. జేయింటు కళాశాలలో బహుజనులను తొలగించి ఒక్కొ ఉద్యోగానికి రేటు కట్టి అమ్ముకుంది మీరు కాదా అని అన్నారు. మంథని డబుల్ బెడ్రూం మొదటి జాబితా లోని పేర్లు మార్చి డబ్బులు తీసుకొని మీ అనునాయులకు ఇచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. అంబేద్కర్ (బర్రె కుంట) లోని దళితులకు ఎంత మందికి దళిత బంధు ఇప్పించారో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. మున్సిపాలిటీలోని ప్రతి నిర్మాణానికి వెల కట్టి వసూల్ చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. తన జీతంతో వచ్చిన డబ్బులతో విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇప్పిచ్చిన ఘనత మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దే అన్నారు. అంబలి,ఘటక తిన్నా మీరు నెల



జీతంతోటే వేల కోట్లు రూ.సంపాదించారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ దుద్దిల్ల శ్రీపాదరావు,శ్రీధర్‌బాబు తోటి ఎదిగిన మీరు వారిపైన విమర్శలు చేయడం మంథని నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారనీ అన్నారు. ఇకపై శ్రీపాదరావు, శ్రీధర్‌బాబు పైన విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని మంథని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంజర్ల శేఖర్,మంథని సత్యం,అజీమ్ ఖాన్,యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ల నాగరాజు,ఐల శ్రీనివాస్,బండారి ప్రసాద్,పెంటరి రాజు,ఎరుకల రమేష్;ధోరగొర్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 21 న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు**

పెద్దపల్లి,జూన్ 17 (మనం ప్రతినిధి) ః జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించులకు ఈ నెల 21 న బుధవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నాట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయ్ కుమార్ వి ఏజెన్సీ రిక్రూటర్ అండ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎల్ఐసీ ఆఫ్ ఇండియా పెద్దపల్లి నందు గల 25 ఆర్‌సిఏ పోస్టులకు గాను 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగి అర్హత, ఆసక్తితగల నిరుద్యోగ యువతీ,యువకులు పూర్తి సమాచారం ,సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలతో బస్‌స్టాండ్ దగ్గర గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో ఈ నెల 21 ఉదయం 11 గంటలకు నిర్వహించు జాబ్ మేళాకు హాజరుకావాలని,25 ఆర్‌సి ఏ పోస్టులకు పదవతరగతి పాసైన అభ్యర్థులు దరఖాసు తులు చేసుకోవాలని ఎంపికైన వారు పెద్దపల్లి జిల్లాలో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 8985336947 9502642441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## బేతిగల్‌లో చలనచిత్రం షూటింగ్

**పలు సన్నివేశాల చిత్రీకరణ**

**వీక్షణకై భారీగా తరలివచ్చిన ప్రజలు**



వీణవంక-జూన్ 17(మనం న్యూస్): మండలంలోని బేతిగల్ గ్రామంలో అమ్మప్రొడక్షన్ బ్యానర్‌లో చొప్పదండి శాసనసభ్యుడు సుంకె రవిశంకర్ కుమారుడు దీక్షిత్ కథానాయకుడిగా నటిస్తున్న నూతన చలనచిత్రం శనివారం చిత్రీకరించారు. కథానాయకుడు కథానాయికపై కీలక సన్నివేశాలతో పాటు కథానాయిక రౌడీమూకల చేతులో హత్యచేయబడిన సన్నివేషాన్ని ,ఆమె మృతదేహాన్ని దహనసంస్కారాలు (అంతి మయాత్ర) చేసే తీరును దర్శకుడు చాలా చక్కగా చిత్రీకరించారు. ఈ షూటింగ్‌ను చూసేందుకు వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా దర్శకుడు జిఎస్.గౌతమ్‌కృష్ణ, నిర్మాత నిమ్మల సతీష్ లు మాట్లాడుతూ అమ్మ ప్రొడక్షన్ బ్యానర్‌లో నిర్మిస్తున్నది ఇది రెండవ చిత్రం అని క్రైంసస్పెన్స్‌తో కూడిన కథనం నేపథ్యంలో సాగే ఈ సినిమా షూటింగ్ 70శాతం పూర్తి అయిందని, క్లైమ్యాక్స్ చిత్రీకరణ జరిపినట్లు వారు తెలిపారు. ఇందులో కథానాయికగా నవ్యశ్రీనివాస్ ,ప్రముఖ నటుడు సుమన్, సుజాత, జీవా లు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కెమెరామెన్ శివ, సహాయదర్శకులు సురేష్ ,చందు, నటులు సదాచారి ప్రభు, సర్వేశ్వర్, శ్రీను, కార్తీక్, శ్రీరాంఐలయ్య ,టోని, వెంకటేష్ ,రమేష్, అమ్మప్రొడక్షన్స్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. తమ గ్రామంలో సినిమా చిత్రీకరణ తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని పలువురు గ్రామస్తులు తెలిపారు.



## పాఠశాలల కరస్పాండెంట్స్‌తో మండల విద్యాధికారి

**శ్రీ పల్లెపాటి సంపత్ రావు సమావేశము**



రామగిరి,జూన్ 17 మనం న్యూస్ ః కమాన్పూర్,రామగిరి మండలాల పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆమోదిత పాఠశాలల కరస్పాండెంట్స్‌తో మండల విద్యాధికారి శ్రీ పల్లెపాటి సంపత్ రావు కమాన్‌పూర్ మండల విద్యా వనరుల కేంద్రంలో సమావేశము నిర్వహించడం జరిగినది .రాబోయే విద్యా సంవత్సరంలో ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారము నడుపవలేనని మరియు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను వినియోగిస్తూ ప్రభుత్వ సెలవులను అనుసరించాలని సూచించడమైనది ప్రతి పాఠశాలలో గవర్నింగ్ బాడీ నిర్ణయించిన ప్రకారము ఫీజులు వసూలు చేసుకోవాలని అట్టి ఫీజుల వివరాలు ఆ పాఠశాల నోటీసు బోర్డులో ప్రదర్శించాలని తెలిపారు. ఎవరు కూడా పాఠశాల ఆవరణలో పుస్తకాలను విక్రయించరాదని ఆదేశించారు. ఇట్టి నిబంధనలను ఉల్లంఘించినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ప్రభుత్వ ఆమోదం లేకుండా పాఠశాలలో నిర్వహించరాదని నిబంధనలు ఉల్లంగిస్తే కఠన చర్యలు తీసుకోబడతాయని,విద్యార్థులకు టీసీల పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేయరాదు అని సూచించారు. ఆర్టీవో అనుమతితో కండిషన్‌లో ఉన్న బస్సులను మాత్రమే ఉపయోగించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు అబ్బు, కేశవరెడ్డి, లక్ష్మణ్‌కుమార్, తిరుపతిరెడ్డి, వినయ్‌కుమార్, నర్సింహరెడ్డి,వెంకట్‌రెడ్డి,పద్మనాభం కుమార్ ఖాయ్యాం, తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిఐ సంతోష్ కుమార్

శంకరపట్నం, జూన్ 17 (మనం న్యూస్)ః హుజురాబాద్ రూరల్ సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ సంతోష్‌కుమార్ శనివారం కేశవపట్నం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దేశ్ చంద్రశేఖర్ ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఆఫీస్ ముందు ధర్నా



ధర్మపురి,జూన్ 17 మనం న్యూస్ ః మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రోజున భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఏదైతే రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ఇంకా చాలామంది రైతులకు డబ్బులు రావడం లేదని వెంటనే రైతులకు సంబంధించిన డబ్బులు రైతుల అకౌంట్లో జమచేయాలని లేని పక్షంలో రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ రైతు ఉద్యమాన్ని లేవనెత్తి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆ రోజు కొనుగోలు ప్రారంభంలో తుకం వేసిన నాలుగు రోజులలోనే డబ్బులు అకౌంట్‌లో జమ చేస్తామని ప్రగల్బాలు పలికిన ఈ తెలంగాణ ప్రభుత్వం నాలుగు రోజులు ఏమో కానీ నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ కూడా ఇప్పటివరకు చాలామంది రైతులకు డబ్బులు జమ చేయలేదు కాబట్టి ఇప్పటికైనా వెంటనే రైతులను ఇబ్బంది పెట్టకుండా డబ్బులు జమ చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నది,అదేవిధంగా బీసీ బంధు పేరుతో ప్రజలను ఇబ్బంది పెడుతూ కుల ఆదాయ సర్టిఫికెట్లు కావాలని చెప్పేసి ఆఫీసులో రోజుల తరబడి తింపుకుంటున్నారు. కాబట్టి వారికి వెంటనే కుల ఆధాయ ధ్రువీకరణ పత్రాలు జారీచేసి ప్రతి ఇంటికి లక్ష రూపాయలు చొప్పున బీసీ బంధు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో బిజెపి మండల పట్టణ అధ్యక్షులు సంగేపు గంగారాం జెజ్జరపు లవణ్,జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్,రాష్ట్ర దళిత మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్,కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు బండారి లక్ష్మణ్,ఎంపిటిసి ఆకుబత్తిని తిరుపతి,జిల్లా కిషన్ మోర్చ పరిశోధన విభాగం కన్వీనర్ వేముల కరుణాకర్ రెడ్డి,జిల్లా దళిత మోర్చ కార్యదర్శి దోనకొండ నరే ష్,సీనియర్ నాయకులు నలమాసు వైకుంఠం,గాజుల రామదాసు,వీరేశం,రాంరెడ్డి,మల్లేశం,మల్లన్న,హరీష్,నగేష్‌శర్మ,తదితరులు పాల్గొన్నారు.



# తొమ్మిదేళ్ల మోడీ ప్రభుత్వ సుపరిపాలన, విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాషా



మానకొండూరు, జూన్ 17 (మనం న్యూస్)ః తొమ్మిదేళ్ల మోడీ ప్రభుత్వ సుపరిపాలన, విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాషా పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గ మోర్చాల సంయుక్త సమావేశం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి అధ్యక్షతన మండలంలోని ముంజంపల్లిలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో మోర్చాలకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. ఆయా వర్గాల అభివృద్ధి సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం పార్టీకి అనుబంధంగా భారతీయ జనతా మోర్చాల విభాగాలు పనిచేస్తున్నాయన్నారు. ఆయా వర్గాల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాల్సిన బాధ్యత ఆయా మోర్చాలపైనే ఉందన్నారు.

అలాగే కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం 9 ఏళ్లలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసిందని, దేశాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిందన్నారు. దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి వైపు ప్రయాణించేటట్టు చర్యలు తీసుకుందని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం విజయవంతమైన పథకాలను తీసుకువచ్చిందన్నారు. ఆయా వర్గాల కోసం మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పథకాలను విస్తృతంగా క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రతి గ్రామంలో వివిధ వర్గాలకు చెందిన ప్రజానీకానికి బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించే బాధ్యతను మోర్చాలే తీసుకోవాలన్నారు. మోర్చాలు మరింత బలోపేతం కావాలని, రాజకీయ సంఘటితశక్తిగా నిలవాలన్నారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా 9 ఏళ్లలో మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక , సాహసోపేత నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దరువు ఎల్లన్న, డాక్టర్ పుల్లెల పవన్ , ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గ ఇన్చార్జి గడ్డం నాగరాజు , దళిత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ ,రాష్ట్ర అధికార ప్రతినిధి, మోర్చా సమ్మేళన కోఆర్డినేటర్ జాడి బాల్ రెడ్డి , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం వాసుదేవరెడ్డి ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం , మాడా వెంకటరెడ్డి , గుర్రాల వెంకట్ రెడ్డి ,కార్యదర్శి రంగు భాస్కరాచారీ, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, అలివేలి సమ్మిరెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు అన్నాడి రాజిరెడ్డి , సొల్లు అజయ్ వర్మ , దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ , సుగుర్తి జగదీశ్వరచారి, నగునూరి శంకర్ , నాగసముద్రాల సంతోష్ ,మానకొండూరు నియోజకవర్గం బిజెపి నాయకులు ,కార్యకర్తలు, వివిధ మోర్చాల రాష్ట్ర ,జిల్లా, మండల, బాధ్యులు పాల్గొన్నారు.

## 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



సిరిసిల్ల, జూన్ 17 (మనం న్యూస్)ః అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ ఎస్ఐ మారుతి ఆధ్వర్యంలో శనివారం స్వాధీనం చేసుకున్నారు. కోనరావుపేట్ మండలం కొండాపూర్ గ్రామం నుండి సిరిసిల్లలోని లక్ష్మి ఇండస్ట్రీస్‌కు గుంట సంయోల్ అనే వ్యక్తి ట్రాలీ ఆటో లో తరలిస్తున్న 20 క్వింటాళ్ల బియ్యాన్ని సిరిసిల్ల లోని రగుడు చౌరస్తా వద్ద పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆటో, రేషన్ బియ్యం ను స్వాధీన పరుచుకొని నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐలు మారుతి, శ్రీకాంత్, రాజేష్, తిరుపతి,మహిపాల్, శ్రీనివాస్, మహిపాల్, అక్షర్, సమీయెద్దీన్ పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు



ఇల్లందకుంట, జూన్ 17 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం గడ్డివానిపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి గుర్రం రజిత ఆధ్వర్యంలో శనివారం ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు తెలంగాణ ప్రభుత్వం అనేక రాయితీలు రైతులకు కల్పిస్తుందని తెలిపారు. 193 రూపాయలున్న ఆయిల్ ఫామ్ మొక్క రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ పోను 20 రూపాయలు ఒక మొక్కకు రైతు చెల్లించాలని, ఒక ఎకరంలో 57 మొక్కలు అవసరమని అన్నారు. నాలుగు సంవత్సరాల వరకు సంవత్సరానికి 4వేల200 రూపాయల చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. డ్రిప్ సేద్యం ద్వారా డ్రిప్పును 80 నుండి వంద శాతం వరకు ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజాప్రతినిధులు బుజ్జన్న, రైతులు విజేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజిరెడ్డి, వ్యవసాయ అధికారులు నీల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించాలని కాంగ్రెస్ రాస్తారోకో



మెట్ పల్లి, జూన్ 17 (మనం న్యూస్)ః ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యం డబ్బులను వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని శాస్త్రీ విగ్రహం వద్ద జాతీయ రహదారిపై శనివారం రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల నుండి వడ్ల ధాన్యం కొనుగోలు చేసి దాదాపు నెల రోజులు గడుస్తున్న ఇంతవరకు డబ్బులు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతులు, ఎరువులు విత్తనాలు కొనుగోళ్లకు డబ్బుల్లేక వడ్డీ వ్యాపారస్తుల బారిన పడి నష్టపోవాల్సి వస్తోందన్నారు. ఇప్పటికే క్వింటాలుకు ఐదు నుంచి పది కిలోలు కటింగ్ చేసిన ప్రభుత్వం ఇప్పుడు డబ్బుల చెల్లింపులో ఆలస్యం చేయడం వల్ల రైతులు మరింత నష్టపోతున్నారన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో వ్యవసాయం తగ్గి, ఆహార పదార్థాల కోసం చాలా ఇబ్బందులకు గురి అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ రుణమాఫీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం అంజిరెడ్డి ,కొమిరెడ్డి లింగారెడ్డి, పిడుగు తిరుపతిరెడ్డి ,క్రాంతి కుమార్, సంతోష్ రెడ్డి, అందే మారుతి, తుమ్మల పెళ్లి రాంప్రసాద్, సురేందర్ రెడ్డి జెట్టి లక్ష్మణ్ ముఖీొ, అక్కపల్లి, నరేష్ చెన్నూరు శివ, తదితరులు పాల్గొన్నారు.

## కొమురారెడ్డికి నివాళ్లు అర్పించిన ఈటల దంపతులు



హుజురాబాద్ రూరల్, జూన్ 17 (మనం న్యూస్)ః హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామ శివారులోని గొల్లపల్లి వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కనుకుల గిద్దె గ్రామ సర్పంచ్, బిజెపి సీనియర్ నాయకులు ఎమ్మెల్యే ఈటెల ప్రధాన అనుచరుడు గోపు కొమురారెడ్డి మృతి చెందగా ఆదివారం ఉదయం ఆయన పార్థివ దేహాన్ని ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఆయన సతీమణి జమునలు సందర్శించారు. ఈ సందర్భంగా కొమురారెడ్డి పార్థివదేహం వద్ద పుష్పగుచ్చాలనుంచి ఘనంగా నివాళ్లు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొమురారెడ్డి మృతి తనకు తీవ్ర లోటని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఈటెల ఈ సందర్భంగా కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ చైర్ పర్సన్ తుల ఉమ, బిజెపి నాయకులు కొండల్ రెడ్డి, విజయ్ కుమార్, ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తుల రుణాల దరఖాస్తుల గడువు పెంచాలి

### నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరిప్రసాద్


కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 17 (మనం న్యూస్)ః కులవృత్తులకు ప్రకటించిన లక్ష రూపాయల రుణ దరఖాస్తుల గడువును మరో ఇరవై రోజులు పాటు పొడగించాలని తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కరీంనగర్‌లో జరిగిన తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలనేది సదుద్దేశ్యమే అయినా కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల విషయంలో స్థానికంగా ఏర్పడుతోన్న సమస్యల దృష్ట్యా దరఖాస్తు కాలపరిమితిని పెంచాల్సిన అవసరముందన్నారు. ఈనెల తొమ్మిది నుండి నేటి వరకు ఐదు శాతం మంది మాత్రమే ఈ పథకం కోసం దరఖాస్తులు చేసుకోగలిగారని, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సర్వర్లు పనిచేయక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఇది కేవలం ఒక్క జిల్లా సమస్య కాదని ప్రతి జిల్లాలో ఇదే రకమైన ఇబ్బందులు తెలంగాణ అంతటా కూడ ఉన్నాయని హరిప్రసాద్ తెలిపారు. ధృవీకరణ పత్రాలు సకాలంలో రాకపోవడంతో అనేక మంది అర్హులైన నిరుపేద కులవృత్తి దారులకు ఈ పథకానికి దరఖాస్తులు చేసుకునే అవకాశం లేకుండా పోతుందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జంపాల నర్సయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవుదుర్తి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గర్శకుర్తి శంకర్, జిల్లా నాయకులు జనగామ సత్యనారాయణ, శ్రీరాముల రమేష్, గర్శకుర్తి విద్యాసాగర్ కొత్వాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆరును గద్దె దింపడానికి సిద్దంగా ఉన్న ఉద్యమకారులు

### రైతుల ఖాతాల్లో వెంటనే నగదు వేయాలి

### రైతుదీక్షకు సంఘీభావం తెలిపిన గుజ్జుల

పెద్దపల్లి,జూన్17( మనం ప్రతినిధి): దాన్యం కొనుగోలు చేసి నలబై రోజులు గడుస్తున్నా రైతుల ఖాతాల్లో ఇప్పటికి నగదు జమ చేకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటని భారతీయ జనతా పార్టి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ద్వజమెత్తారు. ప్రజాహిత ఆద్వర్యంలో చేపట్టిన 12గంటల రైతు దీక్షకు గుజ్జుల శనివారం సంఘీభావం తెలిపి అనంతరం మాట్లాడుతూ, మార్పు కోసం ప్రజాహిత వ్యవస్థాపక అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, సభ్యులు గంట రాములు, వేముల రామ్మూర్తి ఆధ్వర్యంలో రైతులకు దాన్యం డబ్బుల కోసం చేస్తున్న దీక్ష ప్రశంసనీయమన్నారు. వడ్ల కొనుగోలు ఇంకా పదిశాతం మిగిలి ఉందని,మిగిలిన దాన్యాన్ని కూడా వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. అధికారులు, మిల్లర్లు కుమ్మక్కై కొనుగోలు డాటా పేరుతో రైతులను రైతుల్ని బెదిరిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆరును గద్దె దింపడానికి తెలంగాణ ప్రజలు, రైతులు, ఉద్యమకారులు సిద్దంగా ఉన్నారని గుజ్జుల దుయ్యబట్టారు. సంఘీభావం తెలిపిన వారిలో బిజెపి సీనియర్ నేతలు ఠాకూర్ రాంసింగ్, పిన్నింటి రాజు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, పల్లె సదానందం, ఫహీం, రేవల్లి సందీప్, చాట్ల కొండల్, సుద్దాల సతీష్, కుమ్మరి



తిరుమల్, కాశనగట్టు విజయ్, తూముల మల్లారెడ్డి, కోదాటి వెంకటేశ్వరరావు, నాగారం ఓదెలు, తదితరులు ఉన్నారు.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

**కరీంనగర్ జిల్లా :** సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు

**పెద్దపల్లి :** పెద్దపల్లి టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, గోదావరిఖని టౌన్, జ్యోతినగర్, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్

మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**రాజన్న సిరిసిల్ల :** వేములవాడ (ఆర్.సి), వేములవాడ టౌన్ & రూరల్, కోనారావుపేట, రుద్రంగి, చందుర్తి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట.

**జగిత్యాల :** జగిత్యాల టౌన్ & క్రైమ్, మేడిపెల్లి, కోరుట్ల రూరల్, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, సారంగాపూర్, మల్యాల, కొడిమ్యాల

- Friends Digitals, KNR - 7989030554

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయిక్రిష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076